బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

రాయపోల్, మార్చి 28: మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షాదుల్లా అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూ ఖ్‌హుస్సేన్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. షాదుల్లా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అతడి ఇద్దరి చిన్నారులను మైనార్టీ గురుకుల పాఠ శాలలో చదివించడానికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ ఉమ్మడి మండల సీనియర్ నాయ కుడు మంజూర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, నీటిసంఘం మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకుడు దయాకర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ యూసుఫ్, ఇసాక్, రఫీ, గ్రామ నాయకులు నర్సింహారెడ్డి, పరశురాములు, లింగారెడ్డి, నర్సింహులు ఉన్నారు.

ముస్లింలను విస్మరించిన కాంగ్రెస్

- మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు

ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు

సిద్దిపేట, మార్చి 28: తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ హయాంలో ముస్లింలకు ప్రతి సంవత్సరం రంజాన్ తోఫా పంపిణీ చేశారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను పూర్తిగా విస్మరించిందని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు విమర్శించారు. సిద్దిపేట పట్టణంలోని 26వ వార్డు కౌన్సిలర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ ప్రవీణ్ నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా అందిజేయడం గొప్ప విషయమన్నారు. మాజీ మంత్రి, సిద్ది పేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదేశాల మేరకు ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్నట్లు తెలిపారు. పేద ముస్లింలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు రంజాన్ తోఫా అందకుండా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనక రాజు, నాయకులు వజీర్, మల్లేశం, లక్ష్మీనా రాయణ, బాబా, మల్లారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం

ఐనాపూర్‌లో ఇఫ్తారు విందులో పాల్గొన్న రాజేందర్‌రెడ్డి

కొమురవెల్లి, మార్చి 28 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభించిందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేం దర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఐనాపూర్ మసీద్‌లో మండలంలోని ముస్లిం లకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రసూలాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బూర్గు స్వామిగౌడ్, ముస్లింలు అబ్దుల్లా, గౌసొద్దీన్, బోనగిరి, గోరేమియా, జూగును, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో పండుగలకు ప్రాధాన్యం

ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న ఉల్లెంగల ఏకానందం తదితరులు

చేర్యాల, మార్చి 28 : కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని మతాల పండుగలకు ప్రాధా న్యం లభించిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు, ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్ అన్నారు. ఉల్లెంగల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఆకునూరులో ముస్లిం కుటుం బాలకు రంజాన్ తోఫాను ఉల్లెంగల ఏకా నందం ఏఎంసీ మాజీ చైర్మన్‌తో కలిసి అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో 36 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశానని, ట్రస్ట్ నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, గ్రామ శాఖ అధ్యక్షుడు పాల బాలరాజు, ముస్లిం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న నాయకుడు స్వామి

గజ్వేల్, మార్చి 28: మండలంలోని కొలుగూరుకు చెందిన బాగగోని స్వామిగౌడ్‌కు గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతీస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సహ కారంతో బాధితుడికి సీఎం సహాయనిధి చెక్కు అందించినట్లు చెప్పారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నరేశ్ గౌడ్, నాయకులు రాజిరెడ్డి, నర్సింహులు, అంజాగౌడ్, కిష్టయ్య, చంద్రయ్య, వెంకటేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ధర్నా

జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్న యూఎస్ఎఫ్ఐ నేతలు

సిద్దిపేట టౌన్, మార్చి 28: విద్య ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద శుక్రవారం జరిగిన ధర్నాలో యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి, మధు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్య అందరికీ అందించడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. యూనివర్సిటీల్లో వైస్ చాన్స్‌లర్ నియామ కంలో కేంద్రం తీసుకువచ్చిన సిఫారసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, నాయకులు వికాస్, ప్రవీణ్, కరుణాకర్, జగన్ పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో హుండీల లెక్కింపు

ఆలయంలో నగదు లెక్కిస్తున్న సిబ్బంది

చేర్యాల, మార్చి 28: కొమురవెల్లి మల్లికార్జునస్వామి హుండీలను శుక్ర వారం ఆలయంలో లెక్కించారు. 20 రోజుల్లో స్వామి వారి హుండీల ద్వారా రూ.1,11,96,965 ఆదాయం లభించింది. ఆలయ హుండీలను మహామండపంలో ఆలయ ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో మెదక్ ఉమ్మడి జిల్లా దేవాదా యశాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో కొమురవెల్లి ఎస్సై రాజు బందో బస్తు మధ్య ఆలయంలోని 24 హుండీలను ఆలయ అర్చకులు ,ఉద్యోగులు,తాత్కాలిక సిబ్బంది, శివరామకృష్ణ సేవా సమితి సభ్యులు లెక్కించారు. తాజా లెక్కింపులో రూ1,11,96,965 నగదుతో పాటు, 112 గ్రాముల మిశ్రమ బంగారం, 9కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండి, 20 క్వింటాళ్ల బియ్యం, 25నోట్లు ఇతర దేశాల కరెన్సీ వచ్చింది. ఈ సందర్భంగా ఆలయంలో ఈవో విలేకరులతో మాట్లాడుతూ ఆలయం లోని 24 హుండీల ద్వారా లభించిన నగ దును స్థానిక టీజీబీలో జమచేశామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీని వాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, పాలక మండలి సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు, తాత్కా లిక సిబ్బంది పాల్గొన్నారు.

యాసంగి కొనుగోలుకు సన్నద్ధం కావాలి

- కలెక్టర్ మనుచౌదరి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట అర్బన్, మార్చి 28: జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి జిల్లా అధికారులు, అదనపు కలె క్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి ఆయన సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 419 ధాన్యం కొను గోలు కేంద్రాల్లో తాలుతీసే యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, కాంటాలు, టార్పా లిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, తాగునీటి వసతి, విద్యుత్ ఇతరత్రా అన్ని సౌకర్యాలు సమకూ ర్చుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో వరికోతలు జరుగుతున్న క్రమంలో ఏప్రిల్ మొదటి వారం నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. యాసంగిలో 419 కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొడ్డు రకం కాకుండా సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవా లని, దళారులను నమ్మి మోసపోవద్దని రైతు లకు విజ్ఞప్తి చేశారు. దొడ్డు రకం, సన్నరకం ఎన్ని ఎకరాల్లో వేశారు.. ఎప్పుడు హార్వెస్టింగ్ చేస్తారనే విషయాలపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యవేక్షణ చేయా లన్నారు. అకాల వర్షాలు, రాళ్లవాన బారిన పడకుండా కేంద్రాల్లో తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాల న్నారు. ధాన్యం కొనుగోలు, డబ్బుల జమలో ఇతరత్రా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఎల్‌డీఎంకు సూచిం చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్ర మంగా జరిగేందుకు అధికారులు సమన్వ యంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, జిల్లా సివిల్ సప్లై అధికారి తనుజ, సివిల్ సప్లై డీఎం ప్రవీణ్, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ, ఎల్‌డీఎం హరిబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భగవంతుడిపై ఇష్టాన్ని పెంచుకోవాలి

యజ్ఞంలో పాల్గొన్న స్వామి యజ్ఞానంద

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 28: భగవం తుడిపై ఇష్టాన్ని పెంచుకోవాలని చిన్మయమి షన్ జగదేవ్‌పూర్ అధ్యక్షుడు, ఆచార్యులు స్వామి యజ్ఞానంద అన్నారు. గీత జ్ఞాన యజ్ఞంలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని చిన్మయ తపోవనంలో ఈ నెల 23వ తేదీ నుంచి భగవద్గీత గుణత్రయ విభా గయోగం, రామాయణంపై శుక్రవారం వరకు స్వామి యజ్ఞానంద ప్రవచనాలు కొనసా గాయి. ఈ సందర్భంగా యజ్ఞానంద మాట్లా డుతూ ముక్తిసాధనకు కలియుగంలో భగవ న్నామ స్మరణే ఏకైక మార్గమన్నారు. అనం తరం చిన్మయ మిషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామా లకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న బాలల పరిరక్షణ విభాగం సభ్యులు

నారాయణరావుపేట, మార్చి 28: మండలం లోని మల్యాల ప్రాథమిక పాఠశాలలో బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పోక్సో యాక్ట్, సెల్ప్ అవెర్నెస్, చైల్డ్ మ్యారేజ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. 0 నుంచి 18 ఏండ్ల బాలబాలికల రక్షణ, సంర క్షణ కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ పనిచేస్తుంద న్నారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కి కాల్ చేయాల న్నారు. కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేస్తున్న స్వామిగౌడ్

కొమురవెల్లి, మార్చి 28: మండలంలోని రసూలాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలో చదువుతున్న విద్యార్థులతో పాటు అంగన్‌వాడీ విద్యార్థులు, వాలీబాల్ క్రీడాకా రులకు గతంలో కొమురవెల్లి ఆర్ఐగా పనిచే సిన రాజనాల సంజీవ్‌కుమార్ తన కుమార్తె సోనాక్షి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్పోర్ట్స్ డెస్సులు మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ ద్వారా అందజేశారు. ఈ సంద ర్భంగా ఆర్ఐ సంజీవ్‌కుమార్‌కు మాజీ సర్పంచ్ స్వామిగౌడ్, గ్రామస్తులు కృతజ్ఞ తలు తెలిపారు.

నిందితులకు రిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్, పక్కన ఎస్సై గంగరాజు

దుబ్బాక, మార్చి 28: మూగజీవాలను దొంగిలిస్తున్న ముగ్గురిని దుబ్బాక పోలీసులు రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం దుబ్బాక ఎస్సై గంగరాజుతో కలిసి సీఐ శ్రీని వాస్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్ల డించారు. దుబ్బాక మండలం రాజక్కపేటలో నర్సింహులుకు చెందిన ఎద్దు, అప్పనపల్లిలో భాస్కర్‌కు చెందిన ఆవు కనిపించడం లేదని దుబ్బాక పీఎస్‌లో ఫిర్యాదు చేశారని తెలి పారు. కేసు విచారణలో భాగంగా పోలీసులు గ్రామాల్లో సీసీ కెమెరాలను పరిశీలించగా మూగజీవాలను దొంగిలించిన నిందితులు దుబ్బాకకు చెందిన పెంటం శ్రావణ్, ఎడ్ల మహేశ్‌తో పాటు చెల్లాపూర్‌కు చెందిన నవీ న్‌గా గుర్తించారు. వారిని దుబ్బాక పోలీసులు పట్టుకుని విచారణ చేయగా మూగజీవాలను రాత్రి దొంగలించి విక్రయిస్తున్నట్లు ఒప్పుకు న్నట్లు తెలిపారు. దొంగిలించిన ఆవు, ఎద్దుతో పాటు టాటాఏస్ వాహనాన్ని స్వాధీనం తీసుకుని కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీని వాస్ తెలిపారు.

ఆర్టీపీ జిల్లా రీజినల్ మెంబర్‌గా సూర్యవర్మ

మంత్రి పొన్నం నుంచి నియామకపత్రం అందుకుంటున్న సూర్యవర్మ

సిద్దిపేట టౌన్, మార్చి 28: ఆర్టీపీ జిల్లా రీజి నల్ మెంబర్‌గా సిద్దిపేటకు చెందిన లక్కరసు సూర్యవర్మ నియమితులయ్యారు.ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నుంచి శుక్రవారం నియామక పత్రాన్ని అందుకు న్నారు. ఈ సందర్భంగా సూర్యవర్మ మాట్లా డుతూ.. రవాణా శాఖలో పారదర్శకంగా సేవలు అందేలా కృషి చేస్తానన్నారు.

న్యాయవాదుల సంక్షేమమే ధ్యేయం

సత్కారం పొందిన నూతన కార్యవర్గ సభ్యులు

సిద్దిపేట టౌన్, మార్చి 28: న్యాయవాదులు సంక్షేమమే ధ్యేయమని సిద్దిపేట బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి అన్నారు. బార్ అసోసియేషన్ భవన్‌లో శుక్రవారం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం, కార్యవర్గాన్ని సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, సామలేటి లక్ష్మీనారా యణ, ప్రధాన కార్యదర్శి తాటికొండ రమేశ్, జాయింట్ సెక్రటరీ వెంకటాచారి, కోశాధికారి రాము, న్యాయవాదులు పత్రిప్రకాశ్, రాములు, కనకయ్య పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక 'ఇఫ్తార్'

తొగుట: వెంకట్రావుపేటలో ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి తదితరులు

తొగుట,మార్చి 28: ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావుపేటలో శుక్ర వారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లిం పెద్దలు షాబాస్, షాదుల్, జహంగీర్, బీఆర్ ఎస్ నాయకులు బండారు స్వామిగౌడ్, పిట్ల వెంకటయ్య, ఈదుగాళ్ల పరశురాములు,పాల లక్ష్మీసర్సయ్యగౌడ్, కొమురయ్య, లింగం పులిగారి లక్ష్మణ్,గణేశ్, కల్లెను నరేశ్,జెజ్జనమైన నవీన్, అంజియాదవ్ పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక, మార్చి 28: ప్రభుత్వం తరపున శుక్రవారం రాత్రి దుబ్బాక పట్టణంలోని రజినీకాంత్‌రెడ్డి ఫంక్ష న్‌హాల్‌లో దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దుబ్బాక, మిరు దొడ్డి, అక్బర్‌పూట-భూంపల్లి తహసీల్దార్లు సంజీవ్‌కుమార్, ఉదయశ్రీ, మల్లికార్జున్, ఎంఈవో ప్రభుదాస్, నయాబ్ తహసీల్దార్ సందీప్, ఆర్ఐ నరేందర్, దుబ్బాక మసీద్ కమిటీ అధ్యక్షుడు ఖలీల్ పాల్గొన్నారు.

దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం

దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందంతో సూపరింటెండెంట్ రమేశ్‌రెడ్డి

హుస్నాబాద్‌టౌన్, మార్చి 28: హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానను శుక్రవారం కాయకల్ప బృందం సందర్శించింది. హనుమకొండ జిల్లా పరకాలకు చెందిన వైద్య బృందం ఆర్ ఎంవో బాలకిషన్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ దవాఖానలో పీర్‌అసెస్‌మెంట్ నిర్వహిం చింది. ఈ సందర్భంగా దవాఖానలో గ్రీనరీ, పరిశుభ్రత, తాగునీటి నిర్వహణ, ఫ్లారసీ, ఓపీ, సౌకర్యాలు, రికార్డుల నిర్వహణతో పాటు పలు అంశాలను వారు క్షుణ్ణంగా పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరకాలకు చెందిన ఐదుగురితో కూడిన వైద్య బృందంలో ప్రియాంక, విజయ్, హుస్నాబాద్ దవాఖాన సూపరింటెండెంట్ రమేశ్‌రెడ్డి, వైద్యులు రమాదేవి, శృతి, రవికాంత్, రితీశ్, శివకృష్ణ పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

చేర్యాల, మార్చి 28: మృతిచెందిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవా లని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బాలనర్సయ్య కోరారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రం ఆధ్వర్యంలో శుక్ర వారం కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్‌ను హైదరాబాద్‌లో కలిసి ఇటీవల భద్రాచలంలో భవనం కూలి మృతిచెందిన కార్మికుల కుటుం బాలను ఆదుకోవాలని, ఎక్కడ ప్రమాదం జరిగినా వారిని ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఒక్కో కుటుంబానికీ రూ.20ల క్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, గాయపడ్డవారికి రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజే యాలన్నా రు. భవన నిర్మాణ కార్మికులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు.

పెద్దచెరువులో చేపలు మృత్యువాత

మృతిచెంది చెరువులో తేలిన చేపలు

చేర్యాల, మార్చి 28: పట్టణంలోని పెద్దచెరు వులో నాలుగు రోజులుగా చేపలు మృత్యు వాత పడుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో చేపలు చనిపోయి నీటిపై తేలుతున్నాయి. రోజురోజుకూ పెద్ద చెరువులో నీళ్లు అడుగంటి పోతుండడంతో పాటు ఎండలకు తట్టుకోలేక చేపలు చనిపోతున్నాయా లేక ఏదైన విషప్రయోగం జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేపలు చనిపోతున్న విషయాన్ని గమనించిన పలువురు సంబం ధిత చెరువు నిర్వాహకులకు సమాచారం అందించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకే ఆకారం, రకానికి చెందిన చేపలు చనిపో తుండడంతో అంతుచిక్కడం లేదు. సంబం ధిత శాఖ అధికారులు స్పందించి మరిన్ని చేపలు చనిపోకముందే నివారణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విగ్రహం ధ్వంసం చేసిన దుండగుడిని శిక్షించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బాకీ చంద్రభాను

కొండపాక(కుకునూరుపల్లి), మార్చి 28: కొండపాక మండలం దమ్మక్క పల్లిలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగుడిని శిక్షించాలని దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావే శంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమ న్నారు. ప్రారంభం చేయకముందే ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. నరేందర్, మహేశ్ బాబు, వరకుమార్, శ్రావణ్, లక్ష్మణ్ తదిత రులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో ..

కొమురవెల్లి, మార్చి 28: కొండపాక మండలం దమ్మక్కపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని శిక్షించాలని కుల వివక్ష పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాల కిషన్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొముర వెల్లిలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రా నికి కూతవేటు దూరంలో ఉన్న ప్రాంతంలో ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చేర్యాల, మార్చి 28: పట్టణంలోని శుభోదయ పాఠశాలలో శ్రీ చైతన్య స్కూల్ కొనసాగి స్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకో వడం లేదని ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు శుక్రవారం పాఠశాల పద్ద ధర్నా చేశారు. ఈ సందర్భగా ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్య దర్శి భరత్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో శ్రీ చైతన్య స్కూల్ అక్రమంగా నడుపుతున్నా రని, శుభోదయ పాఠశాలలో శ్రీ చైతన్య పాఠ శాల నిర్వహిస్తూ ఇటీవల అడ్మిషన్లు ప్రారం భించడంతో పాటు అడ్వాన్స్ టెస్ట్ తరగతులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. విద్యా సంవ త్సరం ప్రారంభం కాకముందే పుస్తకాలు సైతం తల్లిదండ్రులతో కొనుగోలు చేయిస్తు న్నారని ఆరోపించారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ఒక పాఠశాల భవనంలో శ్రీ చైతన్య స్కూల్ కొనసాగిస్తున్నారని విద్యాశాఖ అధికా రులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో విద్యార్థులు రాకేశ్, సంజు, శివ, రాజు, చరణ్ పాల్గొన్నారు.

హుస్నాబాద్ పశువుల అంగడివేలం

మున్సిపల్ కార్యాలయంలో అంగడి వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 28: హుస్నాబాద్ పశువుల అంగడివేలం రూ.92లక్షల 20వేల 666లకు శుక్రవారం అయిలేని కిషన్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. మున్సి పల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ ఆధ్వ ర్యంలో అంగడివేలం పాటను ప్రారంభిం చగా 14 మందిలో కేవలం నలుగురు మాత్రమే పాటలో పాల్గొన్నారు. వెయ్యి నుంచి రెండువేల రూపాయలు మాత్రమే కాంట్రాక్టర్లు పాట పాడగా చివరకు కిషన్‌రెడ్డి దక్కించుకున్నారు.

తగ్గిన 34లక్షల ఆదాయం

హుస్నాబాద్ పశువుల అంగడి వేలానికి సం బంధించి మున్సిపల్ అధికారులు నిర్ణయిం చిన ధరను కాంట్రాక్టర్లకు కొందరు ఉప్పందిం చడంతోనే వారు రింగ్ అయ్యారని తెలు స్తోంది. ప్రతి ఏటా అంగడి ఆదాయం లక్షల్లో పెరుగుతుండగా చుట్టు పక్కల అంగళ్లు ఏర్ప డటంతో ఆదాయం తగ్గుతుందని పలువురు విన్నవించడంతో అధికారులు ఒకింత వెనక్కి తగ్గారు. వేలంపాట ఎంత నుంచి పాడుతున్నా రనే విషయం ముందే కాంట్రాక్టర్లకు తెలియ డంతో వారు ఒకచోట చేరి రింగ్‌అయ్యారని తెలిసింది. 2022లో రూ. 76లక్షలు, 2023లో రూ. 80లక్షలు, 2024లో రూ. కోటి 26లక్షల 27వేల 300లకు పలికింది. ఈ ఏడాది ఏకంగా గత ఏడాదికంటే దాదాపు 34లక్షల మేర ఆదాయం తగ్గడం గమనార్హం.

ధూళిమిట్ట ఎంపీడీవోగా వీరరాజు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 28: ధూళిమిట్ట మండల ఎంపీడీవోగా మద్దూరు ఎంపీవో వీరరాజును నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో రమేశ్ శుక్రవారం ఉత్త ర్వులు జారీ చేశారు. ధూళిమిట్ట ఎంపీవోగా మద్దూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును నియమిస్తూ కలెక్టర్ మనుచౌదరి ఉత్తర్వులు జారీచేశారు. కొత్తగా ఏర్పడిన ధూళిమిట్ట మండలానికి ఇప్పటి వరకు ఎంపీడీవో, ఎంపీవోలు లేక ఉన్నతాధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే వీరు బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఉత్సవ కమిటీ సభ్యుడిగా కమలాకర్

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 28: ఏప్రిల్ 3వ తేదీన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య